TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను.
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 43 | గురువారం, 26 సెప్టెంబర్, 2024 | పేజీలు 05 | వెల రూ: 04/-

# త్వరలో మరో 35 వేల ఉద్యోగాలు

- ఉపాధి లేక యువత చెడు వ్యసనాల బాట
- విద్యార్థుల నైపుణ్య శిక్షణ ప్రభుత్వం బాధ్యత
- వచ్చే ఏడాది నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ లో ఇంటర్న్షిప్
- కనీస ప్రమాణాల్లేని ఇంజనీరింగ్ కాలేజీలకు సీఎం హెచ్చరిక
- 38 కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రాం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చటంతో పాటు... నైపుణ్యాల అభివృద్ధి చిరునామాగా తీర్చిదిద్దుతామని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యాలు నేర్పించే గమ్యస్థానంగా హైదరాబాద్ ను విశ్వ వేదికపై నిలబెట్టేందుకు అందరి సహకారం కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలో గత పదేండ్లలో నిరుద్యోగం పెరిగిందని, గత పదేండ్లలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదని అన్నారు. టీఎస్పీఎస్సీ వెబ్ సైట్లోనే 30 లక్షల మంది నమోదు చేసుకున్నారని, రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగులు వీధిన పడే పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని, తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, తదితర ఉద్యోగాలన్నీ కలిపి మరో 35 వేల ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. రాబోయే రెండు మూడు నెలల్లో మరో 35 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బుధవారం ఉదయం మాసబ్? ట్యాంక్? జేఎన్టీయూ ఆడిటోరియంలో రాష్ట్రంలోని 38 కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం ప్రతినిధులు మమతా మాదిరెడ్డి, రమేష్ ఖాజా, ఎక్విప్ సంస్థ ప్రతినిధులు హేమంత్ గుప్తా, జి.సాయికిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న యువతను తయారు చేసి.. ఉపాధికి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే బీఎఫ్ఎస్ఐ ప్రతినిధులతో చర్చలు జరిపామని, వారు ఇచ్చిన ప్రతిపాదనలతో ఈ వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు డిగ్రీలో చేరిన పది వేల మంది డిగ్రీ విద్యార్థులు తమ పట్టా పొందే నాటికి నైపుణ్యాన్ని నేర్చుకునేలా ఈ ప్రోగ్రాం రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ రంగంలో ఉద్యోగాలకు ఢోకా ఉండదని అన్నారు. అవసరమైన నిధులను ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఎక్విప్ సంస్థను, ఈ కోర్సు సిలబస్ను రూపొందించిన బీఆర్ఎస్ఎఫ్ ప్రతినిధులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతిభ ఉన్నా, నైపుణ్యం లేకపోతే యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కవని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఏటా మూడు లక్షల మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొంది కాలేజీల నుంచి బయటకు వస్తున్నారని, కానీ ఇండస్ట్రీ అవసరాలకు సంబంధించిన నైపుణ్యం లేకపోవడంతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని అన్నారు. అటు పరిశ్రమలకు తమ సాంకేతిక నైపుణ్యమున్న ఉద్యోగుల కొరతను ఎదుర్కుంటున్నాయని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. అందులో భాగంగానే యువతకు నైపుణ్య శిక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. డిగ్రీలు, ఇంజనీరింగ్ విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ఇంటర్న్షిప్ కూడా ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జీ కూడా సమకూరుతుందని అన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని, చదివిన డిగ్రీకి, మార్కెట్లో ఉన్న డిమాండ్కు గ్యాప్ ఉంటోందని సీఎం అన్నారు. బీఎఫ్ఎస్ఐకు అవసరమైన స్కిల్స్ నేర్పేందుకు ఈ కోర్సు ప్రారంభిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు అందించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. గత పదేండ్లలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనందుకు రాష్ట్రంలో కొంత మంది యువత గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాలకు బానిసయ్యారని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పట్టుబడిన డ్రగ్ పెడలర్స్ లో ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఉండటం ఆందోళన కలిగించిందని అన్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. వ్యసనాల నుంచి యువతను బయటపడేయాలంటే ఉపాధి కల్పించాల్సిన అవశ్యముందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదని, కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు, కనీస ప్రమాణాలు ఉండటం లేదని సీఎం అన్నారు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడమని హెచ్చరించారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను అప్ గ్రేడ్ చేసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని, ఇప్పటికే మల్లేపల్లి ఐటీఐలో పైలెట్ ప్రాజెక్టు అమలు చేసినట్లు చెప్పారు. దీంతో ఐటీఐ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం లభిస్తుందని అన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని అన్నిఐటీఐలను ఏటీసీలుగా మారుస్తామని అన్నారు. ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం నెలకొల్పిందని, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను బోర్డు ఛైర్మన్గా నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో ఏటా వేలాది మంది యువతకు వివిధ రంగాల్లో జాబ్ గ్యారంటీ కోర్సులు నిర్వహిస్తామని చెప్పారు. పాలిటెక్నిక్ కాలేజీలను అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ , స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి, తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఔత్సాహిక క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వివరించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదివిన వారు ప్రపంచంలోనే పెద్ద సంస్థలకు సీఈవోలుగా ఉన్నారని, అలాంటి వారి సహకారం తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని సీఎం చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎక్విప్? సంస్థ రూ. 2.5 కోట్ల చెక్కును ముఖ్యమంత్రికి అందించింది. విద్యార్థుల డేటాతో రూపొందించిన ఎక్విప్ స్కిల్ పోర్టల్ ను ముఖ్యమంత్రి ఈ వేదికపై ఆవిష్కరించారు.



## నేడు ఢిల్లీకి మంత్రి సీతక్క

### పెసా చట్టంపై జరిగే జాతీయ సదస్సుల్లో పాల్గొనున్న మంత్రి సీతక్క

హైదరాబాద్ : పెసా చట్టంపై గురువారం నాడు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో జాతీయ సదస్సున్యూ ఢిల్లీలోని డా. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో పెసా చట్టం అమలు, ఎదురవుతున్న సవాళ్లపై చర్చపాల్గొనున్న కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులుతెలంగాణ ప్రభుత్వం తరుపున సదస్సుకు హజరవుతున్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కఆదివాసీ, గిరిజనుల అభివృద్ధి, పెసా చట్ట అమల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, పరిష్కార మార్గాలపై ప్రసంగించనున్న మంత్రి సీతక్క

## ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రుల అరాచకాలను ఎండగడదాం.

- మంత్రుల అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా పర్యటనలు
- ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలతో కేటీఆర్ సమావేశం.
- జిల్లా పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం.

హైదరాబాద్ : ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మంత్రుల అరాచకాలను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. అధికార అహంకారంతో ఈ జిల్లా మంత్రులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. వారి అవినీతి ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలతో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నివాసంలో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ చేపట్టనున్న అంశాలు, కార్యక్రమాలను పార్టీ నేతలకు కేటీఆర్ వివరించారు. జిల్లాలో పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన



అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

మళ్లీ ఫ్లోరోసిస్ భూతం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నల్గొండ జిల్లాలో మళ్లీ ఫ్లోరోసిస్ భూతం తెరపైకి వస్తోందని కేటీఆర్ కు జిల్లా పార్టీ నేతలు వివరించారు. అదే విధంగా కాంగ్రెస్ నేతల అరాచకాలు అవినీతి కి అడ్డు అదుపు లేకుండా పోయిందని కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మంత్రుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఏ విధంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నది నియోజకవర్గాల వారీగా కేటీఆర్ కు వివరించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్ని అంశాల్లో అడ్డగోలుగా వ్యవహరిస్తుండటంతో వారిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని కేటీఆర్ కు చెప్పారు.

స్థానిక సమస్యలపై పోరాడుదాం.

రాష్ట్ర రాజకీయాలతో పాటు నల్గొండ జిల్లాకు సంబంధించిన స్థానిక అంశాల పైన కూడా మరింత చురుగ్గా ప్రజాక్షేత్రంలో వెళ్దామని స్థానిక జిల్లా నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాలో లేవనెత్తాల్సిన సమస్యలను వారికి వివరించారు. అదే విధంగా పార్టీని మరింత బలోపేతం చేయటంతో పాటు, కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలను ఈ సమావేశంలో చర్చించారు. త్వరలోనే నల్గొండ జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తో పాటు నల్గొండ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, పలువురు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## 27న ప్రవాసీ ప్రజావాణి ప్రారంభోత్సవం

**గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం ప్రత్యేక కౌంటర్**

హైదరాబాద్ బేగంపేట లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో ఈనెల 27న శుక్రవారం ఉదయం 10 గంటలకు గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం 'ప్రవాసీ ప్రజావాణి' ప్రత్యేక కౌంటర్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారని టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం... ప్రభుత్వం ప్రతి మంగళ, శుక్ర వారాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార వ్యవస్థలోనే ప్రవాసుల కోసం ఒక ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమన్వయంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సమక్షంలో 'ప్రవాసీ ప్రజావాణి' కౌంటర్ ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నామని వినోద్ కుమార్ తెలిపారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవరాజన్, ఐఏఎస్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్,హా ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, గల్ఫ్ కార్మిక కుటుంబాలు, గల్ఫ్ సంఘాల నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ఆయన అన్నారు.

## నిరుపేద దళిత విద్యార్థికి సుప్రీం భరోసా

జెఇఇ అడ్వాన్డ్లో అర్హత సాధించి ప్రతిష్టాత్మక ఐఐటి ధన్బాద్లో సీటు సంపాదించినప్పటికీ యాక్సెప్టెన్స్ ఫీజు కింద రూ. 17,500 కట్టడానికి డబ్బులేక సీటు కోల్పోయిన నిరుపదే దళిత యువకునికి సాయం చేసేందుకు సుప్రీంకోర్టు సంసిద్ధత తెలిపింది. సాధ్యమైనంత వరకు సాయం చేస్తామని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం బుధవారం 18 ఏళ్ల అతుల్ కుమార్ అనే యువకుడికి హామీ ఇచ్చింది. అయితే జూన్ 24న ఫీజు డిపాజిట్ చేసే గడువు ముగిసిన తర్వాత ఈ మూడు నెలలు ఏం చేస్తున్నావని ఆ విద్యార్థిని ధర్మాసనం ప్రశ్నించింది. సీటును బ్లాక్ చేసేందుకు యాక్సెప్టెన్స్ ఫీజు కింద రూ. 17,500 చెల్లించడంలో నిరుపేదలైన అతుల్ కుమార్ తల్లిదండ్రులు విఫలమయ్యారు. ఎంతో కష్టపడి సంపాదించుకున్న సీటును కాపాడుకునేందుకు వారు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ను, జార?ండ్ న్యాయ సేవా సంస్థను, మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు.అతుల్ కుమార్ తన రెండవ, చివరి ప్రయత్నంలో జెఇఇ అడ్వాన్డ్ క్లియర్ చేశాడని, సుప్రీంకోర్టు ఆదుకోకపోతే కుమార్ ఇక జీవితంలో ఆ పరీక్షను రాయలేడని అతని తరఫు న్యాయవాది ధర్మాసనానికి విన్నవించారు. కొద్దిపాటి వాదనల అనంతరం ధర్మాసనం ఈ ఏడాది పరీక్షను నిర్వహించిన జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ, ఐఐటి అడ్మిషన్స్, ఐఐటి మద్రాసుకు నోటీసులు జారీచేసింది. ఆ యువకుడి కుటుంబ దీన ఆర్థిక పరిస్థితిని న్యాయవాది కోర్టుకు వివరించారు. ఐఐటి ధన్బాద్లో సీటు కేటాయించిన తర్వాత నాలుగురోజుల్లో అంటే జూన్ 24వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు రూ. 17,500 నగదును సమకూర్చడం ఆ కుటుంబానికి సాధ్యం కాలేదని ఆయన తెలిపారు. కుమార్ తండ్రి రోజుకూలీ కింద పనిచేస్తారు. ఉత్తర్ ప్రదేశ్లోని ముజఫర్నగర్ జిల్లాలోని తితోరా గ్రామంలో వీరు నివసిస్తున్నారు. కాగా..అతుల్ కుమార్కు సాయం చేయడానికి జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కూడా నిస్సహాయతను వ్యక్తం చేసింది. జార?ండ్లోని సెంటర్లో జెఇఇ పరీక్ష రాసినందున జార?ండ్ న్యాయ సేవా సంస్థను అతుల్ సంప్రదించగా వారు మద్రాసు హైకోర్టును ఆశ్రయించవలసిందిగా సూచించారు. సుప్రీంకోర్టును ఆశ్రయించవలసిందిగా హైకోర్టు అతనికి సూచించింది.

## వయనాడ్లో ప్రియాంకకు బంపర్ మెజారిటీ ఖాయం

రాహుల్ గాంధీ ఖాళీ చేసిన వయనాడ్ లోక్సభ స్థానంలో ప్రియాంక గాంధీ అఖండ విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ బుధవారం ధీమా వ్యక్తం చేసింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ బుధవారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వయనాడ్లో విజయంపై తమ పార్టీ సంపూర్ణ నమ్మకంతో ఉందని తెలిపారు. ఎన్నికల కోసం పార్టీ నాయకత్వం, కార్యకర్తలు సన్నాహాలు ప్రారంభించారని, అయితే ఇంతలో వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటన చోటుచేసుకుందని ఆయన చెప్పారు. ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే కాంగ్రెస్ పార్టీ, యుడిఎఫ్ చురుకుగా వివిధ కార్యక్రమాలు చేపడతాయని ఆయన చెప్పారు.చట్ట ప్రకారం ఆరు నెలల్లో ఉప




ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఏడాది నవంబర్తో గడువు ముగియనున్నది. ఎప్పుడు ఎన్నికలను ప్రకటించినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వేణుగోపాల్ ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తూనే మిగిలిన రాష్ట్రాలలో కూడా ప్రియాంక గాంధీ ప్రచారం నిర్వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. రెండు లోక్సభ స్థానాలలో గెలుపొందిన రాహుల్ గాంధీ ఉత్తర్ ప్రదేశ్లోని రాయబరేలి స్థానాన్ని ఉంచుకుని వయనాడ్కు రాజీనామా చేస్తారని, ఖాళీ అయ్యే వయనాడ్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జూన్లో ప్రకటించారు.

లోక్సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత గెలిచిన రెండు స్థానాలలో ఒక స్థానాన్ని వదులుకుంటున్నట్లు రాహుల్ ప్రకటించాల్సి ఉంది.

# సమస్యల ముల్ల కంచె జగిత్యాల సివిల్ ఆస్పత్రి

- బీపి ఆపరేటర్ తో చెక్ చేయకుండానే బీపి నిర్ధారణ చేసిన సిస్టర్
- బీపి హెచ్చుతగ్గులతో పేషెంట్ మరణిస్తే ఎవరిది బాధ్యత..?







జగిత్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : స్థానిక జగిత్యాల పట్టణంలో గల సివిల్ ఆసుపత్రిలో నరేష్ అనే ఓ వ్యక్తి తన బంధువు అయిన గంగాధర్ కు గత కొద్ది రోజుల నుంచి ఒళ్ళు వేడి చేయడంతో స్థానిక సివిల్ ఆస్పత్రిలో వైద్యం పొందడానికి వెళ్లిన పేషెంట్ కు చుక్కెదురైంది. వివరాల్లోకెళితే జ్వరంతో బాధపడుతున్న పేషంట్ అత్యసర విభాగంలో గల వైద్యున్ని సంప్రదించ డానికి వెళ్లిన క్రమంలో అక్కడే ఉన్న డాక్టర్ ఆదేశాను సారం ,పేషెంట్ యొక్క పరిస్థితి ని బట్టి అడ్మిట్ కావాల్సిం దేనని డాక్టర్ తెలుపగా ,అక్కడే డ్యూటీ లో ఉన్న సిస్టర్ పేషెంట్ కు కేటాయించిన కేస్ షీట్ బుక్ లో పేషంటును నాడీ పట్టకుండానే పల్స్ గమనించకుండానే బీపి అధికం గా ఉందని నిర్ధారణ చేసి ట్రీట్మెంట్ చేసే ప్రయత్నాన్ని గమనించిన పేషెంట్ తరపు బంధువైన నరేష్ అడ్డుకొని మీరు బీపి చెక్ చేయకుండానే బీపీ ని నమోదు చేసుకొని ఎలా ట్రీట్మెంట్ చేస్తారు,ఏ రకమైన మెడిసిన్ పెడతారని , ఒకవేళ ఆ ట్రీట్మెంట్ వల్ల పేషెంట్ చనిపోతే బాధ్యత ఎవరిదని ప్రశ్నించే క్రమం లో అక్కడే ఉన్న ఓ సెక్యూరిటీ వ్యక్తి నరేష్ తో వాగ్వివాదానికి దిగి దురుసుగా ప్రవర్తిస్తూ, ఇక్కడ ప్రశ్నించకూడదంటూ దబాయిస్తూ పై పైకి రాగా భయపడిన నరేష్ వెంటనే 100 కి డయల్ చేసి పోలీసు లను పిలిపించగా వచ్చిన పోలీసులు గొడవ సద్దుమనిగే లా చేసి ,నరేష్ ను జరిగిన సంఘటన పై పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలంటూ సూచించి వెళ్లిపోయారు. విషయం గ్రహించిన నరేష్ ప్రాథమికంగా సివిల్ ఆస్పత్రి సూపరిండెంట్ కు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేద్దామని సూపరిండెంట్ ఉండే కార్యాలయానికి వెళ్ళగా అక్కడ సూపరిండెంట్ లేకపోవడంతో చరవాని ద్వారా సంప్రదిం చి ,జరిగిన సంఘటనను సూపరిండెంట్ కు వివరించగా తప్పు చేసిన వారిపై క్రమశిక్షణ రాహిత్య చర్యలు తీసుకుం టానని తెలిపినట్టు సమాచారం.

### ప్రశ్నిస్తే పరేషానే.....!

ఇదిలా ఉంటే గత కొద్ది రోజుల క్రితం డ్యూటీలు వదిలేసి కొంతమంది ఆసుపత్రి సిబ్బంది ఓ పార్టీలో చిందులేస్తున్న విషయాన్ని ఓ విలేఖరి తెరకెక్కించి వైరల్ చేయడంతో అక్కసు పెట్టుకున్న కొంతమంది మహిళా సిబ్బంది అతనిపై అక్రమంగా అట్రాసిటీ కేసు నమోదు చేయించి నట్లు విశ్వసనీయ సమాచారం. ఇలా వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఆసుపత్రికి వచ్చే సామాన్యులను బలి చేయడంతో అరకొరగా ఉన్న సివిల్ ఆస్పత్రి పేరు మరింత బదనాం అవడంతోపాటు ప్రభుత్వం పేరు కూడా చెడిపోతుందని విషయం తెలిసిన పుర ప్రముఖులు విద్యావంతులు అనుకుంటున్నారు. ఇకనైనా సివిల్ ఆస్పత్రిలో వైద్య సేవలు జిల్లా ప్రజలకు ఎలాంటి ఆటంకం లేకుండా మెరుగైన వైద్యం అందేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్







జగిత్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : జిల్లాకు కేటాయించిన ఎస్ఐ లు మర్యాదపూర్వకంగా బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లాకు కేటాయించబడిన ట్రైనీ ఎస్.ఐ.లకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణకు మారుపేరు పోలీసు డిపార్ట్మెంట్, అలాంటి శాఖలో నియమితులైన మీరందరూ క్రమశిక్షణతో మెలగాలని, విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తూ, అన్నిరకాల డ్యూటీలను తెలుసుకోవాలని అన్నారు. డ్యూటీల గురించి మనకు తెలిసినప్పుడే, సిబ్బందితో డ్యూటీ చేయించగలమని, ప్రతి డ్యూటీ గురించి తెలుసుకోవాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండి శాంతి భద్రతల రక్షణలో ముందుండాలని సూచించారు.

# పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ









జగిత్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : న్యాయం జరగాలంటే సరైన , అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుంది దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లాస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో బుధవారం ఎస్పి ప్రారంభించా రు. జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్ , ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, లిఫ్టింగ్ , ప్యాకింగ్ విభాగంలో, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో పోటీలు, ఫొటోగ్రాఫీ, వీడియోగ్రాఫీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుం దన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించ డానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానిక చక్కని వేదిక అన్నారు. ఈ యొక్క డ్యూటీ మీట్లో ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,డిఎస్పీలు రవీంద్ర కుమార్, రంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీ ఖాన్, లక్ష్మీనారాయణ, రామ నరసింహారెడ్డి, రవి, సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు మరియు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ధారాధాతత్వం చేయడానికి పూనుకుందని, రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, దేశంలో మతతత్వ విధానాలను రెచ్చగొడుతూ మత రాజకీయాలను చేస్తుందని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధంగా దేశంలో జమిలి ఎన్నికలకు పూనుకుంటుందని ఈ నిర్ణయం సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ ఆరోపించారు. బుధవారం నిడమనూరు గ్రామ శాఖ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ముఖ్యంగా ఆరు ప్రధాన గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు 300 రోజులు గడుస్తున్నా మూడు గ్యారెంటీలు కూడా అమలు చేయలేకపోయారని ఆయన అన్నారు. రైతులకు చేస్తామన్న రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేకపోయారని, అనేకమంది అర్హత కలిగిన రైతులు రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి అమలు చేయకుండా వారన్నారు. గత ప్రభుత్వ కాలంలో సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, గత పది సంవత్సరాలుగా పేదలు కొత్త రేషన్ కార్డు లేక, పెన్షన్లు, ఇండ్లు ఇండస్లాలో లేక అనేకమంది ఇబ్బందులు గురవుతున్నారని ఇచ్చి పేదలను ఆదుకోవాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. పేదలకు ఇస్తామన్న హామీలు అమలు చేయకుంటే కమ్యూనిస్టులు పేదల పక్షాన పోరాటాలకు సిద్ధం కావాలని, కేంద్రంలోని మతతత్వ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు 1వ శాఖ కార్యదర్శిగా కోమండ్ల గురువయ్య, 2వ శాఖ కార్యదర్శిగా కొంచెం శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య, ఆకారపు నరేష్,కుంచెం శేఖర్, కోదండ కిరణ్ రాజ్, ముత్యాల కేశవులు,గుత్త శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, వింజమూరు పుల్లయ్య, ఇరిగి కోటయ్య,లాలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పే డైలీ వేజ్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్పొరేషన్ లలో సుమారు 65 వేల మంది శానిటేషన్ వాటర్ సప్లై ట్రాక్టర్ డ్రైవర్ ఎలక్ట్రిసిటీ డంపింగ్ యార్డ్స్ పార్కుల నిర్వహణ తదితర విభాగాలలో పనిచేస్తున్నారని అన్నారు. పర్మినెంట్ కనీస వేతనం రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు, కార్మికులకు రక్షణ సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు .అనేకమంది కార్మికులు పని చేస్తున్న సమయాల్లో ప్రమాదాలు జరిగి మరణిస్తున్నారని, రాత్రిపూట చేసే సమయాల్లో అతివేగంగా వచ్చే వాహనాల కింద పడి ప్రమాదాల్లో మరణిస్తున్నారని అటువంటి వారికి ఎలాంటి నష్టపోయారు చెల్లించడం లేదని అన్నారు ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసేలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని అన్ని మున్సిపాలిటీలలో ఎనిమిది గంటల పని విధానం వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా డ్రైవర్లుగా శానిటరీ ఇన్స్పెక్టర్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు రాత్రివేళ డ్యూటీ చేసే కార్మికులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు ప్రతి మున్సిపల్ కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్మికుల వేతనాల నుండి కటింగ్ చేసిన పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయని మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆదివారాలు జాతీయ సెలవులు రాష్ట్ర పండుగల సందర్భంగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27 28 తేదీలలో అన్ని మున్సిపాలిటీల ముందు ధర్నా చేసి కమిషనర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని అక్టోబర్ 8న హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, నల్లగొండ, హాలియా, చండూర్, మిర్యాలగూడ, చిట్యాల మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మున్సిపల్ కార్మికులు పెరికృష్ణ ,పేర్ల సంజీవ, కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, సయ్యద్ హుస్సేన్, వెంకటయ్య, జానీ బాబా , మాచర్ల సైదులు, చిక్కుళ్ళ రాములు ,రజిత, బాకీ అండాలు, కత్తుల కృష్ణవేణి ,దాసరి లక్ష్మమ్మ, మేడి శోభ, నరేష్, కిషన్ ,లింగయ్య, నరసింహ, నాగరాజు, ఎల్లమ్మ ,శ్రీనివాస్, రమేష్, సుగుణమ్మ ,సుజాత, తదితరులు పాల్గొన్నారు

# డ్రైవర్ సతీష్ కు వేతనం అందజేత

**– బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : మేడ్చల్ మండల్ దేవర యంజల్ లోనీ టాటా ఎస్ ఓనర్ లక్ష్మణ్ దగ్గర డ్రైవర్ గా సతీష్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది టాటా ఎస్ ఓనర్ లక్ష్మణ్ కావాలని ఏ కారణం లేకుండా డ్రైవర్ సతీష్ ని విధుల నుండి తొలగించగా టాటా ఎస్ ఓనర్ లక్ష్మణ్, డ్రైవర్ కి ఇవ్వాల్సిన వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన టాటా ఏసీ ఓనర్ లక్ష్మణ్, దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి రావలసిన గత సంవత్సరం నాలుగు నెలల వేత్తనం 1,40,000 వేల/-రూపాయలు చెక్కును డ్రైవర్ సతీష్ కి ఇవ్వడం జరిగింది... డ్రైవర్ సతీష్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లిలో రోడ్డు భద్రత, గమ్యం యాప్ పై అవగాహన సదస్సు



ఇంద్రవెల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : రోడ్డు భద్రత మరియు గమ్యం యాప్ గురించీ ప్రతి ఒక్కరు తెలుసుకొని తమ సురక్షితమైన ప్రయాణానికి వినియోగిం చుకోవాలని అదిలాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ కల్పన సూచించారు. అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ప్రయాణికులకు రోడ్డు భద్రత మరియు గమ్యం యాప్ గురించీ అవగహన కల్పించారు. ఆర్టీసి లింక్ ట్రీ క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసుకోవడం ద్వారా ఆర్టీసికీ సంభదించిన అన్నీ యాప్ లు చూసుకోవచ్చని, టికెట్ రిజర్వేషన్ మరియు బస్సు సమయ సూచికల ను, బస్సు ఎక్కడున్నదనేది సూచించేందుకు గమ్యం యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని దీన్ని అందరూ తమ సేల్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకొని వినియోగించో కోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది విలేజ్ బస్ ఆఫీసర్ సి.సతీష్ , ఇంద్రవెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, మైనారిటీ ప్రెసిడెంట్ జహీర్, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.


# అధికారులు పనిచెయ్యరు, ప్రజలు చేస్తే కూల్చేస్తారు

**– సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : గాజులరామారం డివిజన్,రావినారాయణ రెడ్డి నగర్ లో గత నెల కురిసిన వర్షాలకు అక్కడి చెరువులు,క్వారీలు కబ్జాలకు గురికావడం వల్ల నీరు రోడ్లపై చేరడమే కాకుండా,లోతుగా ఉన్న గల్లీలో నేటికీ వరదలా ప్రవహిస్తుం డటంతో రోడ్డుపై పాకూరు చేరి అనేక మంది గాయాలు కావటం జరగటం వల్ల ప్రజలే నీరు వెళ్ళడానికి కొద్దిగా మరమత్తులు చేసుకుంటే వచ్చి మునిసిపల్ వాళ్లు కులగొట్టడం,ఏఈని అడిగితే మాకు తెలియకుండా జరిగిందని అనడం హాస్యాస్పదమని అన్నారు.గత నెలలో మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి సమస్యను చూసి పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు పరిష్కరించలేదని చిన్న సమస్యను పరిష్కరించడానికి ఎన్ని నెలలు కావాలని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల మధ్య గొడవలకు దారితిస్తుందని ఎద్దేవా చేశారు. అధికారుల పని తిరు ఈ ప్రభుత్వం పై ప్రజలో వ్యతిరేకత తీసుకువస్తుందని ఇలాంటి అధికారులను ప్రభుత్వం గుర్తించి నిరంతరం నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారడ్డి గారిని ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఫోన్ లిఫ్ట్ చెయ్యట్లేదని,అలాంటి అధికారి ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని అన్నారు. ఇప్పటికైనా పరిష్కరించకపోతే ప్రజలతో మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సందర్బంగా స్థానికులే మళ్ళీ రోడ్డును శుభ్రం చేసుకొని నీటిని మల్లించారు.ఈ కార్యక్రమంలో బస్తి వాసులు శ్రీనివాస్, శ్రీహరి,స్వామి, వరలక్ష్మి, మాధవి,ప్రమీల,శోభ,మిన్నె,తదితరులు పాల్గొన్నారు

# ఐదు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థి



నారాయణపేట ప్రతినిది ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : నారాయణ పేట జిల్లా కోస్గి మండలం లోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ ఒకే సారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక అయ్యాడు,అసిస్టెంట్ ఎక్సిక్యూటివ్ఇంజనీర్,పాలిటెక్నిక్ జూనియర్ లెక్షరర్,టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్స్,అసిస్టెంట్ ఇంజనీర్ తో పాటు గ్రూప్ 4 కు ఎంపికయ్యాడు,ఈ సందర్బంగా సంతోష్ తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు మరియు పలువురు ప్రముఖులు సంతోష్ కు అభినందనలు తెలిపారు.

# తల్లి అక్రమ సంబంధం.... కొడుకు ఆత్మహత్య

**– చికిత్స పొందుతూ యువకుడు మృతి**

**– పోలీసుల బందోబస్తు మధ్య అంత్యక్రియలు**



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : తల్లి అక్రమ సంబంధం కొడుకు ప్రాణాలు తీసింది..వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామానికి చెందిన ఏనుగు ప్రతాప్ రెడ్డి అనంత దంపతులకు ప్రభాస్ (19) ఉన్నాడు. అదే గ్రామానికి చెందిన వ్యక్తితో తల్లి అక్రమ సంబంధం పెట్టుకోవడంతో అది తెలిసిన ప్రభాస్ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆసుపత్రికి తరలించడానికి తల్లి నిర్లక్ష్యం వహించడమే ప్రభాస్ మృతికి కారణం అంటూ కులస్తులు ఆందోళన చేపట్టారు. దీంతో ప్రభాస్ తల్లిపై మహిళలు దాడి చేయగా పోలీసులు వెంటనే వారి రక్షణలోకి తీసుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ప్రభాస్ మృతి చెందిన రోజే అంత్యక్రియలు ఆపి తల్లి పేరిట ఉన్న భూమి,ఇల్లు అన్ని భర్త పేరు మీద మార్పిడి అయ్యాకే అంత్యక్రియలు చేస్తామని తెలుపడంతో పోలీస్ బందోబ స్తు ఏర్పాటు చేయగా అంత్యక్రియలు ఆగిపోయాయి. అయితే తన తల్లి అక్రమ సంబంధం పెట్టుకున్న విషయం తెలుసుకున్న ప్రభాస్ గడ్డి మందు తాగాడంతో కుటుంబ సభ్యులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు నిజామాబాద్ మెజిస్ట్రేట్ మృతిని మరణ వాంగ్మూలం రికార్డ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం పోలీసులు బందోబస్తు మధ్య ప్రభాస్ అంత్యక్రియలు ముగిసాయి.

# పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



నారాయణపెట్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : తోగాపూర్ గ్రామంలో వరి మరియు కంది పంటలను జిల్లా వ్యవసాయ జాన్ సుధాకర్ పరిశీలించారు, ఈ సందర్భం గా రైతులకు పలు సూచనలు చేశారు, ప్రస్తుతం వరి పంటలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు వ్యాప్తి చెందుతుందని దీని నివారణకు అగ్రిమైసిన్ 0.4గ్రామ్స్/లీటర్ నీటికి కలిపి వారం లో రెండు సార్లు పిచికారి చేయాలి, అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజల్ం మాంకోజెబ్ 2.25గ్రామ్స్ /లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి ,కంది పంట లో మారుకా మచ్చల పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయెట్ 0.4గ్రామ్స్/లీటర్ నీటికి లేదా నొవాల్యురాన్ ం ఇండాక్సికార్బ్ 250మిల్లి లీటర్/ఏసీఆర్ఈ లేదా ఫ్లుబెండమైడ్ 100మిల్లి లీటర్/ఏసీఆర్ఈ లేదా క్లోరాంటనిలిప్రోల్ 60మిల్లి లీటర్/ఏసీఆర్ఈ వీటితో పాటుగా 19:19:19,బోరాన్ వంటి మైక్రో న్యూట్రియంట్స్ పిచికారి చేయాలని తెలియచేశారు . ఈ కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, ఏఈవో అజయ్ మరియు తోగాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హాలియా మార్కెట్ చైర్మన్ గా చంద్రశేఖర్ రెడ్డి



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ గా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి నియమితు లయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ అదనపు కార్యదర్శి సరిత రాణి ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చైర్మన్ గా తిరుమలగిరి మండలం బోయ గూడెం గ్రామానికి చెందిన కలసాని చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లు గా గున్నబోయిన లక్ష్మయ్య, ఊర వెంకన్న, రావులపాటి శంకరయ్య, గౌస్ బాబా, సజ్జల రఘుపతి రెడ్డి, మోసంగి వెంకటేశ్వర్లు, బొర్ల ఈదయ్య, ఆంగోతు పాండు నాయక్, శాగం మంగమ్మ, రమావత్ రాములు, చిట్టిపోలు యశ్వంత్, వీరమల్ల శ్రీనివాస్, పెద్దవూర ఫ్యాక్స్ చైర్మన్ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు.

# క్షయ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**– జగిత్యాల ఆసుపత్రిలో క్షయ నిర్ధారణ యంత్రాలు పరిశీలించిన జాతీయ బృందం**



జగిత్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : క్షయ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎన్టిడిసి ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి అన్నారు. జగిత్యాల జిల్లా ఆసుపత్రిలోని క్షయ నిర్ధారణ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఆసుపత్రిలోని వసతులు యంత్రాలను చెన్నై నుంచి వచ్చిన ప్రత్యేక బృందం పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.జిల్లాలో క్షయ నియంత్రణ చేపట్టిన చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో క్షయ నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బృంద సభ్యులు డా. అస్గర్, ఎన్ ఐ ఆర్ టి చెన్నై, దినేష్ సీనియర్ ఎల్ టి, ఎన్ ఐ ఆర్ టి చెన్నయ్,డాక్టర్ రాజేశ్వరి ఎపిడమాలజిస్ట్ హైదరాబాద్,రాధిక మైక్రో బయాలజీ, సుధాకర్ సీనియర్ ల్యాబ్ టెక్నాలజిస్ట్ మరియు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి




కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 25 : భారతీయ జన సంఘ్ సిద్ధాంతకర్త, ఏకాత్మ మానవతా వాద ప్రతిపాదకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రగతి నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా జోహారులర్పించి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వర్ చారీ , అసెంబ్లీ కన్వీనర్ జె కె శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, అంత్యోదయ విధానంతో సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని, మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ' అన్నారు బాల్యం నుండి అనేక కష్టనష్టాలనెదుర్కొన్నా చివరి వరకూ దీన జనోద్ధరణకే పాటు పడ్డారని కొనియాడారు. ప్రగతినగర్ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరేంద్ర చౌదరి , పార్లమెంట్ కోకన్వీనర్ డాక్టర్ ఎమ్ ఆర్ ఎస్ రాజు, నిజాంపేట, బాచుపల్లి అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు మరియు బీజేపీ నాయకులు సర్వశ్రీ దాసి నాగరాజు, సంతోష్ గౌడ్, మైలారం అశోక్, శివ ప్రసాద్, సత్యనారాయణ, గోనె మల్లా రెడ్డి, శిల్పా రెడ్డి , సుమన్ రావు, రపన్ కాశీ, మంజు , రవి యాదవ్, నారాయణ మూర్తి, సాయి కిశోర్, అనిరుద్ర, రవీంద్ర, అర్జున్, నవ్య గారు, భార్గవి , ఉదయ్, సురేశ్ గోపతి, కొంకి రాము, సీతా మంథన్ , గురుప్రసాద్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, భూపాల్ రెడ్డి, విజయ కుమార్, సుబ్బా రెడ్డి, భరత్, శిల్ప లత, కృష్ణా రెడ్డి, రాము, వెంకటేశ్, ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు



**బెంగుళూరు :** ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవన్నారు. సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు వస్తున్నాయని, ఒకవేళ స్పేస్ ప్రోగ్రాముల్లో దేశాలు పోటీపడితే, ఇలాంటి సమస్యలు అంతరిక్షంలో కూడా వస్తాయన్నారు. ప్రస్తుతం తమిళనాడు లోని కూనూరులో ఆయన నివాసం ఉంటున్నారు. ఇటీవల ఓ మీడియా సంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. హీలియంతో పాటు అరుదైన కొన్ని ఖనిజాలు భూమి మీద అంతరిస్తున్నాయని, వాటి కోసం అంతరిక్షంలోని ఆస్టరాయిడ్స్‌పై భవిష్యత్తులో మైనింగ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు శర్మ అంచనా వేశారు. జాతీయ జెండాలను ధరించి అంతరిక్షానికి వెళ్తే, అప్పుడు సమస్యలు అక్కడ కూడా వస్తాయన్నారు. అందుకే స్పేస్ పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలన్నారు. ఒకవేళ ప్రపంచ దేశాలన్నీ కలిసి అంతరిక్ష పరిశోధనలు చేపడితే, అక్కడ ఉన్న వనరుల్ని భూమికి తీసుకువస్తే, అప్పుడు భూమిపై సమస్యలు తొలిగిపోతాయన్నారు. లేదంటే భూమి మీద ఉన్న పరిస్థితులే అక్కడ కూడా తయారవుతాయన్నారు. శాటిలైట్ టెక్నాలజీలో ఇండియా మంచి స్థితిలో ఉన్నదని, అంతరిక్షంలో ఎక్కువ కాలం మనుషులు జీవించవచ్చు అన్న సమాచారం రష్యా వద్ద ఉన్నదని, అమెరికా వద్ద అత్యాధునిక టెక్నాలజీ ఉన్నదని రాకేశ్ శర్మ తెలిపారు. భారతీయుడిగానో, రష్యన్‌గానో, చైనీస్, అమెరికా పౌరుడిగానో స్పేస్‌లోకి వెళ్లవద్దు అని, భూమి నుంచి వెళ్లిన మనుషులుగా అంతరిక్షానికి వెళ్లాలని, అలాంటి మార్పు రావాలని, ఎందుకంటే భూమి నుంచి వేల కిలోమీటర్ల దూరం వెళ్లి అక్కడ నేను భారతీయుడిని, రష్యన్‌ను, చైనా, అమెరికా దేశస్థుడని చెప్పుకోలేమన్నారు.రాకేశ్ శర్మకు హీరో ఆఫ్ ద సోవియేట్ యూనియన్ అవార్డు దక్కింది. రష్యాకు చెందిన మిగ్-21, మిగ్-23, మిగ్-27 యుద్ధ విమానాలను నడిపినట్లు చెప్పారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో 21 సార్లు మిగ్-21 యుద్ధ విమానాన్ని నడిపినట్లు వెల్లడించారు. మిగ్-21 విమానం నుంచి సురక్షితంగా బయటపడ్డానని, ఎందుకంటే దాంట్లే అన్నీ సేఫ్టీ ఫీచర్స్ ఉన్నట్లు చెప్పారు.అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా రాకేశ్ శర్మ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రష్యాకు చెందిన సోయేజ్ టీ11 వ్యోమనౌక ద్వారా ఆయన సాల్‌యుట్-7 స్పేస్ స్టేషన్‌కు వెళ్లారు. 1982 ఏప్రిల్‌లో ఆయన ఆ ట్రిప్ చేశారు. 8 రోజులు అంతరిక్షంలో ఉన్న రాకేశ్ శర్మ.. ఆ స్పేస్ నుంచి భారత్‌ను ఫోటో తీశాడు. భారరహిత స్థితిలో శరీరంపై ఎటువంటి ప్రభావం పడుతుందన్న కోణంలో యోగా ఎక్స్‌సైజుల ద్వారా స్టడీ కూడా చేశాడు.భారత వైమానిక దళానికి చెందిన రాకేశ్ శర్మతో పాటు మరో పైలెట్ రావిష్ మల్హోత్రా కూడా రష్యాలో శిక్షణకు ఎంపికయ్యారు. కానీ రాకేశ్ శర్మ మాత్రమే నింగిలోకి వెళ్లారు. అనేక అంశాలపై ఆయన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.శిక్షణ కోసం రష్యా వెళ్లిన సమయంలో.. ఆ దేశ భాష అర్థం కాలేదన్నారు. కానీ శిక్షణ కొనసాగుతున్నా కొద్దీ.. రష్యన్ భాషపై పట్టు వచ్చిందన్నారు. ఇక రష్యాలో ఉన్న అతిశీతల వాతావరణాన్ని తట్టుకోవడం కూడా కష్టమైందేనన్నారు. వింటర్ సీజన్‌లో మైనస్ 30 ఉష్ణోగ్రతలో గడపాల్సి వచ్చినట్లు చెప్పారు. సాల్‌యుట్-7 స్పేస్ స్టేషన్ 1971లో తొలిసారి లాంచ్ చేశారు. 1991 వరకు ఆ స్పేస్ స్టేషన్ ఉన్నది. 1982లో రాకేశ్ శర్మ ఆ స్టేషన్‌లో భూమి చుట్టూ రౌండేశారు.అంతరిక్షంలోకి వెళ్లి.. కిందకు చూస్తూ.. భూమి మీద హద్దులు ఏమీ కనిపించవని రాకేశ్ శర్మ తన ఇంటర్వ్యూలో ఓ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# సిద్ధిరామయ్యకు హైకోర్టులో ఎదురు దెబ్బ



**బెంగళూరు :** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కాం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఈ కేసులో కర్ణాటక హైకోర్టు రిలీఫ్ ఇవ్వలేదు. సీఎం సిద్ధరామయ్యపై విచారణకు హైకోర్టు ఆమోదం తెలిపింది. పిటిషన్‌లో పేర్కొన్న వాస్తవాలపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని విచారణ సందర్భంగా హైకోర్టు పేర్కొంది. సెప్టెంబర్ 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత హైకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసులో తనపై దర్యాప్తునకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆమోదాన్ని సిద్ధరామయ్య ఈ పిటిషన్‌లో సవాలు చేశారు.

**గవర్నర్ విచారణ**

మంగళవారం మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసుపై తీర్పును వెలువరిస్తూ గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చని హైకోర్టు తెలిపింది. జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలన్నారు. గవర్నర్ చర్యలో ఎలాంటి లోపం లేదన్నారు. అంతకుముందు సిద్ధరామయ్య తరపున సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ సహా పలువురు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. దీంతో పాటు ఫిర్యాదుదారుల తరపు న్యాయవాదులు స్నేహమయి కృష్ణ, టీజే అబ్రహం కూడా తమ వాదనలు వినిపించారు.

**అప్పుడు ఉపశమనం**

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు మైసూరులోని ఒక ప్రధాన ప్రాంతంలో ముడా అక్రమంగా 14 ప్లాట్లను కేటాయించిందని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఆ క్రమంలో కర్ణాటక హైకోర్టు ఆగస్టు 19న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో సిద్ధరామయ్యకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. దీంతో పాటు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను వాయిదా వేయాలని, గవర్నర్ ఇచ్చిన ఆమోదానికి అనుగుణంగా తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి కె. సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి "చర్చల" తర్వాత అనుమతి లభించిందని ఆగస్టు 31న కర్ణాటక గవర్నర్ కార్యాలయం హైకోర్టుకు తెలిపింది.

**నిరసన**

కానీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో కర్ణాటక ప్రభుత్వ మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 'రాజ్‌భవన్ చలో' నిరసన చేపట్టారు. గవర్నర్ వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ, అనేక ఇతర కేసులు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అయితే వాటిపై ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇదిలా ఉండగా, ఆరోపించిన ముడా కుంభకోణంపై పత్రాలతో పాటు వివరణాత్మక నివేదికను అందించాలని గవర్నర్ గెహ్లాట్ గత వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలినీ రజనీష్‌ను కోరారు.

**వాయిదా**

ఈ నేపథ్యంలో కర్ణాటకలో భూ కేటాయింపుల కుంభకోణంలో సీఎం సిద్ధరామయ్యకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర్వులను సీఎం సిద్ధరామయ్య హైకోర్టులో సవాల్ చేశారు. విచారణను హైకోర్టు ఆగస్టు 31కి వాయిదా వేసింది. ఆగస్టు 19 మధ్యంతర ఉత్తర్వులను కూడా కోర్టు పొడిగించింది. ఇందులో సీఎం సిద్ధరామయ్యపై వచ్చిన ఫిర్యాదుల విచారణను తదుపరి విచారణ వరకు వాయిదా వేయాలని ప్రత్యేక కోర్టును హైకోర్టు కోరింది.

# ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి




**న్యూఢిల్లీ:** తన మూడు రోజుల అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని ప్రధాని నరేంద్ర మోదీ(మంగళవారం న్యూయార్క్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు. మూడు రోజుల పర్యటన సందర్భంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో క్వాడ్ లీడర్స్ సమ్మిట్, సమ్మిట్ ఆన్ ది ఫ్యూచర్ లో మోదీ పాల్గొన్నారు. దీంతో పాటు ఆయన తన పర్యటనలో కొన్ని ముఖ్యమైన ద్వైపాక్షిక సమావేశాలకు కూడా హాజరయ్యారు. ఆ క్రమంలో వియత్నాం అధ్యక్షుడు తో లామ్‌తో సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ, ఇరు దేశాల మధ్య సంబంధాలను పెంపొందించుకోవడంతోపాటు కనెక్టివిటీ, వాణిజ్యం, సంస్కృతి వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చించారు.

**అండగా ఉంటాం**

ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం న్యూయార్క్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు నెల రోజుల వ్యవధిలో ఇరు నేతల మధ్య ఇది రెండో సమావేశం కావడం విశేషం. ప్రధాని మోదీ ఆగస్టు 23న ఉక్రెయిన్‌ను సందర్శించారు. ఉక్రెయిన్ వివాదంలో శాంతిని పునరుద్ధరించడానికి అన్ని విధాలుగా భారతదేశం అండగా ఉంటుందని అప్పుడు మోదీ ప్రకటించారు. తాజాగా శాంతిని త్వరగా పునరుద్ధరించడానికి అవసరమైన పరిష్కారాలు అవసరమని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో అన్ని విధాలుగా సహకరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందన్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య గత రెండేళ్లకుపైగా యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి వర్ధిల్లిలాలని ఆయన ఆశించారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో జరిగిన సమ్మిట్ ఆఫ్ ద ఫ్యూచర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సంయుక్తంగా కలిసి ఉండడంలోనే మానవత్వం విజయం సాధిస్తుందని, యుద్ధ రంగంలో కాదు అని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం .. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు కీలకమని, ఆధునీకరణకు సంస్కరణే ముఖ్యమైందన్నారు. ప్రస్తుతం ఉక్రెయిన్, ఇజ్రాయిల్‌లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

**ఫ్యూచర్ సమ్మిట్**

ప్రధాని మోదీ మూడు రోజుల అమెరికా పర్యటన నేపథ్యంలో శనివారం విల్మింగ్టన్‌లో జరిగిన క్వాడ్ లీడర్స్ సమ్మిట్‌లో ఆయన పాల్గొన్నారు. ఆదివారం లాంగ్ ఐలాండ్‌లో జరిగిన మెగా కమ్యూనిటీ కార్యక్రమంలో వేలాది మంది భారతీయ అమెరికన్ కమ్యూనిటీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ఫ్యూచర్ సమ్మిట్‌లో ప్రసంగించారు. మూడు రోజులూ ప్రపంచ నేతలతో ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు. ప్రధాని మోదీ ఇటీవల పర్యటన ఇరు దేశాల మధ్య స్నేహం, లోతైన బంధాన్ని ప్రతిబింబిస్తుందని ఇండియా స్ట్రాటజిక్ అండ్ పార్టనర్‌షిప్ ఫోరమ్ ఒక ప్రకటనలో తెలిపింది.

**బైడెన్ చివరి భేటీ**

మెగా 'మోదీ అండ్ యూఎస్' కమ్యూనిటీ ఈవెంట్ సందర్భంగా నసావు వెటరన్స్ కొలీజియంలో 13,000 మంది భారతీయ అమెరికన్లను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. నిర్వాహకుల ప్రకారం వారిలో ఎక్కువ మంది న్యూయార్క్, న్యూజెర్సీ ప్రాంతానికి చెందినవారు కాగా, భారతీయ అమెరికన్లు 40 రాష్ట్రాల నుంచి రావడం విశేషం. భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసినందుకు యుఎస్ఐఎస్‌పీఎఫ్ అధ్యక్షుడు జో బైడెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నవంబరు 5న అమెరికాలో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఏ అభ్యర్థి గెలుపొందినా, న్యూఢిల్లీతో వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకుంటామని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రధాని మోడీతో బైడెన్‌కు ఇది చివరి సమావేశం. 2025 జనవరిలో వైట్‌హౌస్‌కు ఎవరు వచ్చినా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## నేనే అలాంటి వాడినైతే
## రూ.3000 కోట్లు నా జేబులో పడేవి

**ఛండీగఢ్:** తననుదొంగగా చూపించేందుకే బీజేపీ అరెస్టు చేయించిందని, తానే దొంగనైతే రూ.3,000 కోట్లు జేబులో వేసుకునేవాడినని ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారంనాడు జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ, అవినీతిపరుడైన వ్యక్తి వయో వృద్ధులకు ఉచిత తీర్థయాత్రల పథకాన్ని ప్రవేశపెడతాడా అని ప్రశ్నించారు. "నా తప్పేమిటి? ఢిల్లీకి పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పేదల కోసం మంచి ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయడమే తప్పా?. ఇంతకుముందు ఢిల్లీలో ఏడెనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు ఉండేవి. కానీ ఇప్పుడు నిరంతర విద్యుత్ అందిస్తున్నాం. ఢిల్లీ, పంజాబ్‌లో ఉచితంగా విద్యుత్ ఇవ్వడమే నా తప్పా?. నేనే దొంగనైతే రూ.3,000 కోట్లు నా జేబులో వేసుకుని ఉండేవాడిని. పేద ప్రజల కోసం మంచి స్కూళ్లు ఏర్పాటు చేశా. ఇదెంతో ఖర్చుతో కూడుకున్న పని. నేనే అవినీతిపరుడినైతే నా జేబులు నింపుకుని ఉండేవాడిని" అని కేజ్రీవాల్ అన్నారు. నిజాయితీపరుడుగా తనకు ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు బీజేపీ తనను జైలుకు పంపిందని ఆరోపించారు. జైలులో ఉంచడం ద్వారా తనను మానసికంగా, శారీరకంగా బలహీనుడిని చేయాలని వారు అనుకున్నారని, మందులు ఆపేశారని, పదేళ్లుగా తీసుకుంటున్న ఇన్సులిన్ నిలిపేశారని అన్నారు. తన కఠోర దీక్షను భగ్నం చేయాలనుకున్నారని, అయితే తాను హర్యానా నుంచి వచ్చాననే విషయం వారికి తెలిసి ఉండకపోవచ్చని బీజేపీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

**నమ్మితేనే ఓటేయండి**

కేజ్రీవాల్ నిజాయితీపరుడని నమ్మితేనే ఓటు వేయాలని ప్రజలను ఆయన కోరారు. తనను గెలిపించి నిజాయితీపరుడనే సర్టిఫికెట్ ఇస్తేనే ముఖ్యమంత్రి పీఠంపై తాను కూర్చుంటానని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 5న జరుగనుండగా, అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

## డిప్యూటీ సీఎంగా ఉదయనిధి
## హింట్స్ ఇచ్చిన సీఎం ఎంకే స్టాలిన్!



తమిళనాడు స్పోర్ట్స్ మినిస్టర్ ఉదయనిధి స్టాలిన్‌కు ప్రమోషన్ లభించబోతున్నది. త్వరలోనే డెప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని సీఎం ఎంకే స్టాలిన్ మంగళవారం హింట్స్ ఇచ్చారు. దీంతో పాటు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై సైతం కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవిపై విలేకరుల అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. నిరాశ పడాల్సిన అవసరం లేదని.. మార్పు ఉంటుందన్నారు. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శితో చర్చించినట్లు తెలిపారు. ఉన్నతాధి కారులతోనూ చర్చలు జరుపుతారన్నారు. అమెరికా పర్యటనలో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై స్పందిస్తూ.. పరిశ్రమల మంత్రి టీఆర్‌బీ రాజా ప్రకటన విడుదల చేశారని గుర్తు చేశారు. అదొక శ్వేతపత్రమేనన్నారు. స్టాలిన్ అమెరికా పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 18 కంపెనీలతో రూ.7,616 కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా పర్యటనకు వెళ్లిన స్టాలిన్ రెండుసార్లు క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై స్పందించారు. ప్రభుత్వంలో ఉదయనిధి స్టాలిన్‌కు పెద్దపీట వేస్తారని పార్టీలో జోరుగా చర్చ సాగుతున్నది. ఇటీవల ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే విషయంలో స్టాలిన్ నిర్ణయం తీసుకుంటారని ఇటీవల మంత్రి అన్బరసన్ తెలిపారు. తాజాగా సీఎం స్టాలిన్ వ్యాఖ్యలతో ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టడం ఖాయమని తెలుస్తున్నది. ప్రస్తుతం ఉదయనిధి యువజన సంక్షేమం, క్రీడల మంత్రిగా కొనసాగుతున్నారు. డీఎంకేలో యూత్ విభాగానికి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయితే, డెప్యూటీ సీఎం పదవిపై ఉధయనిధి గతవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లుగా వచ్చిన వార్తలను కొట్టిపడేశాడు. పూర్తిగా సీఎం నిర్ణయమని తెలిపారు.

## శ్రద్ధ వాకర్ తరహాలోనే మహా లక్ష్మి హత్య

**బెంగళూరు :** ఢిల్లీలో శ్రద్ధా వాకర్ తరహాలో బెంగళూరులో మహాలక్ష్మి అనే మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.. బెంగళూరు నగరంలోని వయాలికావల్‌లో నివసిస్తున్న 29ఏళ్ల మహిళను దారుణంగా హత్య చేసి 30కి పైగా ముక్కలు చేసి ఫ్రీజర్‌లో దాచారు.. ఆ తర్వాత ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శరీరం ముక్కలుగా నరికి రిఫ్రిజిరేటర్‌లో ఉంచారని.. కుళ్లిపోయిన స్థితిలో శరీర భాగాలు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను హత్యచేసి.. 30 ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచిపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆమెను హత్యచేసిన వ్యక్తి ఎవరో గుర్తించారు. అతడ్ని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. బెంగళూరు నగర కమిషనర్ దయానంద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన నిందితుడ్ని గుర్తించామని చెప్పారు. అతడిది వేరే రాష్ట్రమని అన్న ఆయన.. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తు?నట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉండగా ఇంతకంటే వివరాలను వెల్లడించలేమని ఆయన అన్నారు.హతురాలు మహాలక్ష్మి.. మల్లేశ్వరంలోని ఓ మాల్‌లో పనిచేస్తూ.. భర్తకు దూరంగా ఉంటోంది. అయితే, ఒక వ్యక్తి రోజూ వచ్చి ఆమెను తీసుకెళ్లి.. మళ్లీ దింపుతాడని స్థానికులు ద్వారా పోలీసులకు తెలిసింది. దీంతో అతడే ఈ హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గుర్తించడానికి 4-5 రోజుల ముందు హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫ్రిజ్‌లో మహాలక్ష్మి ఛిద్రమైన అవశేషాలు చూసి కుటుంబసభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు.అయితే, నిందితుడితో పాటు బాధితురాలిది వేరే రాష్ట్రమని, కర్ణాటకలో ఉంటున్నారని పోలీస్ కమిషనర్ చెప్పారు. కాగా, ఈ కేసుపై కర్ణాటక హోమ్ మంత్రి జి పరమేశ్వర మాట్లాడుతూ.. పోలీసులు ప్రధాన నిందితుడ్ని గుర్తించారని, అతడి సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్ అని అన్నారు. అలాగే, పూర్తి వివరాలను దర్యాప్తు తర్వాత వెల్లడిస్తామని ఆయన చెప్పారు. అలాగే, నగరంలో మహిళ భద్రత గురించి తీసుకుంటున్న చర్యల గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఈ విషయంలో మేము చర్యలు తీసుకుంటున్నామని, దీనిపై మేము అప్రమత్తంగా ఉన్నామని మంత్రి పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు మరింత వేగవంతంగా జరుగుతోంది.అయితే.. మహాలక్ష్మి హత్య కేసులో ప్రధాన నిందితుడిని గుర్తించినట్లు బెంగళూరు పోలీసు కమిషనర్ బి దయానంద సోమవార తెలిపారు. ఈ కేసులో అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని, ప్రధాన నిందితుడిని గుర్తించామని, అతడిని అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన కమిషనర్ దయానంద పలు కీలక విషయాలను వెల్లడించారు. నిందితుడు బయటి రాష్ట్రంలో ఉన్నాడని.. తాము చెప్పే విషయాలు నిందితులకు సహాయపడే అవకాశం ఉన్నందున ప్రస్తుతానికి మరింత సమాచారం ఇవ్వలేమని తెలిపారు.అంతకుముందు రోజు కర్ణాటక హోం మంత్రి జి పరమేశ్వర మాట్లాడుతూ.. మహిళ మృతికి సంబంధించి పోలీసులు చాలా సమాచారాన్ని సేకరించారన్నారు. హత్య వెనుక పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తి ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారని, అయితే అతని పాత్రను నిర్ధారించడానికి మరిన్ని ఆధారాలు అవసరమని మంత్రి అన్నారు.మహాలక్ష్మి అనే మహిళ గత ఐదు నెలలుగా బెంగుళూరులోని వయాలికావల్‌లోని వినాయక నగర్‌లో ఒంటరిగా నివాసముంటోంది.. తన భర్త హుకుమ్ సింగ్ నేలమంగళలో నివసిస్తున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఒంటరిగా నివసిస్తోంది.. సెప్టెంబరు 21న ఆమె నివసిస్తున్న ఇంటి ఫ్రిజ్‌లో ఆమె శరీర భాగాలను కుళ్లిపోయిన స్థితిలో గుర్తించారు. దుర్వాసన రాకుండా రసాయనాలు చల్లి ఇంటికి తాళం వేసి పరారైనట్లు తెలిపారు. అయితే బాధితురాలి ఫోన్ సెప్టెంబర్ 2న అయిందని, అదే రోజు హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు.

## నాలుగు రోజుల్లో 14 లక్షల లడ్డూల విక్రయం..
### కల్తీ అంశం అమ్మకాలపై ఎలాంటి ప్రభావం చూపలేదన్న అధికారులు



మహాప్రసాదంగా భావించే తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు వినియోగం అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఆరోపణల నేపథ్యంలో ప్రజలు ఎంతో ఇష్టంగా తినే తిరుమల లడ్డూ చుట్టూ వివాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ వివాదం లడ్డూ విక్రయాలపై ఎలాంటి ప్రభావం చూపలేదని టీటీడీ అధికారులు తాజాగా స్పష్టం చేశారు. గడిచిన నాలుగు రోజుల్లో మొత్తం 14 లక్షల లడ్డూలు విక్రయించినట్లు వెల్లడించారు. ఈ నెల 19న మొత్తం 3.59 లక్షల లడ్డూలు అమ్ముడయ్యాయి. సెప్టెంబర్ 20వ తేదీన 3.17 లక్షలు, సెప్టెంబర్ 21న 3.67 లక్షలు, సెప్టెంబర్ 22న 3.60 లక్షల లడ్డూలు అమ్ముడైనట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సగటున రోజుకు 3.50 లక్షల లడ్డూలు విక్రయించామని పేర్కొన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయనే వార్తలు ఇటీవల పెద్ద దుమారం రేపాయి. ఈ క్రమంలో జరిగిన మహా పాపానికి పరిహారంగా తిరుమల శ్రీవారి ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ.. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేశామని తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లోనూ ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతి హోమం, ప్రోక్షణతో తొలగుతాయని అన్నారు. చివరగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగిపోతాయని చెప్పారు.

# ఓట్స్‌తో రుచికరంగా...

ఓట్స్... ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మనందరికీ తెలుసు. బరువు తగ్గాలనుకునే వారు ఓట్స్‌కే మొదటి ఓటు వేస్తారు. మామూలుగా అయితే ఓట్స్‌తో చేసిన వంటకాలు అంత రుచిగా ఉండవని కొంతమంది ఇష్టపడరు. ముఖ్యంగా పిల్లలు మొహం తిప్పుకుంటారు. వాటితో కాస్త వెరైటీగా సూప్స్, కుకీస్ లాంటివి చేసు కుంటే ఇంటిల్లిపాదీ ఇష్టంగా తింటారు. అలాంటి కొన్ని ఓట్స్ వెరైటీలు మీకోసం...



ఓట్స్ సూప్

కావల్సిన పదార్థాలు : ఓట్స్ – ఒక కప్పు, ఉల్లిగడ్డ – సగం (చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), పచ్చి మిర్చి – ఒకటి (చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), వెల్లుల్లి – ఒకటి, లవంగం పొడి – చిటికెడు, పెప్పర్ పౌడర్ – ఒక చిటికెడు, పాలు: ఒక కప్పు, నీళ్ళు – ఒక కప్పు, ఆయిల్ – రెండు టీ స్పూన్లు, కొత్తిమీర – గార్నిష్ కోసం, ఉప్పు – రుచికి సరిపడా.

తయారు చేయు విధానం : ముందుగా పాన్‌లో నూనెను వేసి, మీడియం మంట మీద వేడి చేయాలి. అందులో తరిగి పెట్టుకొన్న ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి ముక్కలతో పాటు వెల్లుల్లి ముక్కలు వేసి దోరగా వేగించుకోవాలి. ఉల్లిగడ్డ ముక్కలు లేత బ్రౌన్ కలర్ వచ్చే వరకూ వేగించికోవాలి. ఇప్పుడు వాటిలోనే ఓట్స్ కూడా వేసి, మరో రెండు నిముషాలు వేగించుకోవాలి. తర్వాత అందులో నీళ్ళు పోసి, తగినంత ఉప్పు వేయాలి. మీడియం మంట మీద ఈ మిశ్రమాన్నంతటినీ ఉడికించుకోవాలి. ఓట్స్ మెత్తగా మారేసమయం చూసి అందులో పాలు, పెప్పర్ పౌడర్ వేసి మరో నిమిషం పాటు ఉడికించుకోవాలి. అంతే ఓట్స్ మెత్తగా ఉడికిన తర్వాత స్టౌవ్ ఆఫ్ చేసి కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేసి, వేడి వేడిగా సర్వ్ చేయాలి.

ఓట్స్, క్యారట్ సూప్

కావల్సిన పదార్థాలు : ఓట్స్ : పావు కప్పు, క్యారట్లు – రెండు, ఉల్లిగడ్డ – ఒకటి(చిన్నది), వెన్న – కొద్దిగా, ఉప్పు – రుచికి తగినంత, మిరియాలపొడి – చిటికెడు, కొత్తిమీర – కొద్దిగా.

తయారీ విధానం : ముందుగా క్యారట్ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. తర్వాత ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్ళు పోసి, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు, క్యారెట్ ముక్కలు వేసి మెత్తబడే వరకు ఉడికించాలి. స్టౌ ఆఫ్ చేసి కిందికి దించి పెట్టుకోవాలి. చల్లారాక మిక్సీ జార్‌లో వేసి గ్రైండ్ చేసుకుని వడకట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో వెన్న వేడి చేసి ఓట్ మీట్ వేసి దోరగా వేయించాలి. తర్వాత అందులోనే నీళ్ళు పోసి రెండు, మూడు నిమిషాలు మీడియం మంట మీద ఉడికించాలి. ఓట్స్ ఉడికిన తర్వాత అందులో ముందుగా తయారుచేసి పెట్టుకొన్న క్యారట్ రసం, తగినంత ఉప్పు, మిరియాల పొడి వేసి కాస్త చిక్కబడేవరకు మరిగించాలి. ఇందులో టమాటా లేదా చిల్లీ సాస్ కూడా వేసుకోవచ్చు. రుచికరంగా, ఘాటుఘాటుగా ఉంటూ గొంతులో కమ్మగా దిగుతుంది.

ఓట్స్ కుకీస్

కావల్సిన పదార్థాలు : ఖర్జూరం – ఒక కప్పు(గింజ తీసి సన్నగా తరిగినవి), పంచదార – ఒక కప్పు(తీపి సరిపోదనుకుంటే), నీళ్లు – ముప్పావు కప్పు, వెన్న – అరకప్పు, మైదా – ఒకటిన్నర కప్పులు, బేకింగ్ సోడా – పావు కప్పు, ఓట్స్ – ఒకటింపావు కప్పు, ఉప్పు – అర స్పూన్.

తయారు చేసే విధానం : ఓవెన్‌ని 175 లేద 350లో వేడిచేయాలి. ఖర్జూరం ముక్కలు, పంచదార, అరకప్పు నీళ్లు కలిపి చిన్న మంటపై ఉడకనివ్వాలి. చిక్కగా మెత్తటి మిశ్రమం అయ్యే వరకు ఒక 15 నిమిషాఆలు పాటు ఉడకనిచ్చి దించేసి పక్కన పెట్టుకోవాలి. పంచదార, వెన్నని మెత్తగా క్రీంలాగా తయారుచేసుకోవాలి. మైదా, బేకింగ్ సోడా ఉప్పు కూడా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఓట్స్, మూడు లేక నాలుగు స్పూన్‌ల నీరు చల్లి బాగా కలపాలి. ఇప్పుడు ఆ మిశ్రమం చపాతీ పిండిలాగా తయారుచేసి ఆ ముద్దని 15 నిమిషాలు ఫ్రిజ్‌లో ఉండాలి. ఫ్రిజ్ నుండి తీసిన తర్వాత ఆ ముద్దను చిన్న చపాతీలాగా గుండ్రంగా వత్తుకోవాలి. ఈ చపాతీ నుండి రెండు అంగుళాల కుకీస్‌ను కట్ చేసుకొని పెట్టుకోవాలి. సగం కుకీలను షీట్‌పై పరచి, వాటిపై తయారుచేసి పెట్టుకున్న ఖర్జూరపు మిశ్రమాన్ని ఒక స్పూన్ చొప్పున వేసి వాటిపై మిగతా సగం కుకీలను ఉంచాలి. ఓవెన్‌లో 15 నిమిషాలు బ్రౌన్ కలర్ వచ్చే వరకు బేక్ చేస్తే కుకీస్ రెడీ.

టమాటా, ఓట్స్ మసాలా సూప్

కావల్సిన పదార్థాలు : టమాటాలు – రెండు, ఉల్లిగడ్డ – ఒకటి (చిన్నది), ఓట్స్ – నాలుగు టీ స్పూన్లు, పసుపు – చిటికెడు, కారంపొడి – పావు టీస్పూను, అల్లం వెల్లుల్లి ముద్ద – కొంచెం, నూనె – టీ స్పూను, కొత్తిమీర – కొద్దిగా.

తయారు చేసే విధానం : ప్యాన్‌లో నూనె వేడి చేసి సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు వేసి మెత్తబడే వరకు వేయించాలి. ఇందులో పసుపు, కారంపొడి, అల్లం వెల్లుల్లి ముద్దవేసి మరికొద్ది సేపు వేపాలి. ఇందులో చిన్నగా తరిగిన టమాటాలు (లేదా గ్రైండ్ చేసి) తగినంత ఉప్పు వేసి కలపాలి. మొత్తం ఉడికిన తర్వాత రెండు కప్పుల నీళ్లు పోసి మరిగించాలి. అవి మరుగుతుండగా ఓట్స్ వేయాలి. ఓట్స్‌కూడా ఉడికి చిక్క బడ్డాక కొత్తిమీర కలిపి వేడిగా సర్వ్‌చేయాలి.

# గుమ్మడికాయ రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోండి



గుమ్మడికా య రసం లో పా లీ ఫినోలి క్ సమ్మేళ నాలు మరి యు బీ టా కెరో టి న్ వం టి ముఖ్య మైన యాం టీ ఆ క్సిడెం ట్లు ఉన్నా యి, ఇ వి కొలెస్ట్రా ల్ పేరుకుపోకుం డా నిరోధించ డా ని కి మరి యు ధమను ల ను గట్టిపడ కుం డా నిరోధించ డం లో సహాయప డతా యి. గుమ్మ డికా య రసం రక్తపో టు ను తగ్గించడా ని కి సహాయప డు తుంది. ఇ ది కా కుం డా, గుమ్మ డికా య ర సం తాగ డం వల్ల గుండె పో టు, స్ట్రో క్ మరి యు గుం డె జబ్బు ల ప్రమాదా న్ని తగ్గించవ చ్చు. గుమ్మడి కాయ ర సం యొ క్క ప్రయోజనాల ను మం చి జీర్ణక్రియ గా చేసుకోం డి – గుమ్మ డికా య రసం లో డైట రీ ఫైబ ర్ పుష్క లంగా ఉంటుం ది , ఇది మీ జీర్ణవ్యవస్థ ను మెరు గ్గా ఉంచడం లో సహాయప డు తుం ది. ఫైబ ర్ మ లం పెంచడా ని కి మరి యు పెరిస్టాల్టి క్ వేగాన్ని పెంచడా ని కి సహా య పడు తుంది (కడు పు లో జీర్ణ ర సాల వేగం ). ఇ ది మలబ ద్ధకం, ఉబ్బ రం మరి యు కడు పు తిమ్మిరి నుం డి మిమ్మ ల్ని ఉ పశమ నం చేస్తుం ది. కాబ ట్టి మీ రు మీ జీర్ణ వ్యవ స్థ ను ఆరోగ్యం గా ఉంచా లను కుంటే, మీ రు ఈ రో జు నుం డి గుమ్మడి కాయ ర సం తీసుకో వడం ప్రారంభిం చవ చ్చు. గుమ్మడికా య రసం యొ క్క రోగనిరో ధక శ క్తిని పెంచం డి – గుమ్మడికా య రసం లో విటమి న్ సి గణనీయ మై న మొత్తం లో ఉంటుం ది. విటమి న్ సి ను ఆస్కార్బి క్ ఆ మ్లం అ ని కూ డా అం టారు. రోగ ని రోధ క శక్తి ని పెంచు కోవా లను కునే వా రి కి ఇది చా లా ప్రయో జనక రం గా ఉంటుం ది. ఇది కాకుం డా, విట మి న్ సి తె ల్ల ర క్త క ణాల ఉత్ప త్తి ని పెం చడం లో కూ డా సహాయపడుతుం ది. ఇ ది శరీ రం లో యాంటీ ఆక్సిడెం ట్ గా పనిచేస్తుం ది, ఆక్సీక రణ ఒత్తి డి ని తగ్గించడం లో సహాయపడు తుం ది. అనింద్రా లో గుమ్మడికా య ర సం తినం డి – గుమ్మడికా య రసం లో నొప్పి ని తగ్గిం చే గుణా లు ఉన్నా యి. గుమ్మడికా య ర సం లో మెగ్నీషి యం మరి యు ట్రిప్టోఫె న్ (ఒక రక మైన అమై నో ఆ మ్లం) వం టి కొ న్ని క్రియా శీ ల పదార్థా లు కూ డా ఉన్నా యి, ఇ వి శ రీరం లో న్యూరో ట్రాన్స్మి టర్లను విడు దల చేస్తా యి, ఇ ది మీ కు ధ్వ ని మరి యు గా నిద్ర ను పొందడా ని కి సహాయ పడు తుంది. ఇ ది కాకుం డా, నిద్రలేమి తో బాధపడే వా రికి ఈ రసం చా లా ప్రయోజనక రంగా ఉం టుంది. కాబ ట్టి మీ కు క్ర మం తప్ప కుండా నిద్రించడా ని కి ఏ మై నా ఇబ్బం ది ఉం టే, మీ రు పడు కు నే ముం దు ఒక గ్లా సు గుమ్మడి కాయ ర సం తీసుకో వ చ్చు. వా పు నుం డి ఉపశమ నా ని కి గుమ్మడికా య రసం యొ క్క ప్రయో జనా లు –

గుమ్మడ కా య రసం లో కని పిం చే కొ న్ని క్రియా శీల పదా ర్థా లు ప్రకృ తి లో యాం టీ ఆర్థరై టి క్. ఈ రసం ఆర్థరై టిస్ తో సంబం ధం ఉ న్న మం ట, వా పు మరి యు నొప్పి ని తగ్గిస్తుం ద ని, ఇది ఆర్థరై టి స్ నుం డి ఉపశమనా ని కి సహాయపడు తుం ది . గుమ్మడి కాయ ర సం వాడ టం చర్మా ని కి మే లు చేస్తుం ది –

విటమి న్ సి మరి యు ఇ రెండూ గుమ్మడి కాయ రసం లో కనిపిం చే యాం టీ ఆక్సిడెం ట్ అంశా లు. ఈ అంశా లు ఆక్సిడేటి వ్ స్ట్రె స్ లే దా బా హ్య సూక్ష్మ జీవు ల వ ల్ల కలి గే చర్మ పు చి కా కు లే దా మం ట ను తొలగిం చడా ని కి సహాయప డ తాయి.

ఇది కాకుం డా, బీ టా కెరో టి న్ కూ డా ఇందు లో లభిస్తుం ది, ఇ ది చర్మా న్ని మెరి సే మరియు ఆరోగ్యం గా ఉంచడం లో సహాయపడు తుంది. గుమ్మడి కాయ రసం లో అన్ని విట మి న్ల పుష్క లం గా ఉంటా యి.

# మీ బరువును అదుపులో ఉంచాలనుకుంటున్నారా?



ఎండుద్రాక్ష తినడం ఆరోగ్యకరమైన చిరుతిండిలో ఒక భాగం, ఇది ఎల్లప్పుడూ ప్రోత్సహించబడుతుంది. మీరు ఎండుద్రాక్ష తినేటప్పుడు, మీ శరీరం ఎలా స్పందిస్తుందో, దాని అనుభూతి ఏమిటో దృష్టి పెట్టండి, తద్వారా దాని అవసరాలను బాగా అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు చాలా నెలలుగా ఇంట్లో ఉంటున్న చాలా మంది ప్రజలు ఆహారం వెలుపల ఆరాటపడటం మొదలుపెట్టారు, ప్రధానంగా వ్యర్థ రూపం. మీరు డైటింగ్ మరియు 'మోసం రోజులు' కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, జంక్ ఫుడ్ వినియోగం ఎప్పుడూ మంచిది కాదు. మీరు ఈ అనారోగ్య కోరికలను అణచివేయడానికి మరియు మీ బరువును అదుపులో ఉంచడానికి ఒక మార్గం ఉంది . మరియు మీరు ఒక సాధారణ విషయం మాత్రమే తినవలసి ఉంటుంది: ఎండుద్రాక్ష.చివరకు మన ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై ప్రతికూల ప్రభావం చూపే కోరికలను అణిచివేసే శక్తి ఎండుద్రాక్షకు ఉందని నిపుణులు అంటున్నారు. మరియు మనం దేనినైనా ఆరాధించడం ప్రారంభించినప్పుడు,

చాలా తరచుగా, అది మన దృష్టిని ఆకర్షించే పిండి పదార్థాలు. ఎండుద్రాక్షతో కూడిన ఈ బరువు తగ్గించే హాక్ చాలా సులభం. మీరు మీ బరువును పెంచే మరియు అనారోగ్యకరమైన అనుభూతిని కలిగించే ఏదైనా కోరికతో ఉన్నప్పుడు, కొన్ని ఎండుద్రాక్షలను తీసుకొని చాలా నెమ్మదిగా తినండి. నెమ్మదిగా తినడం వలన మీరు ఈ సమయంలో ఏమి తింటున్నారో గుర్తుంచుకోండి. ఇది మీ మనస్సు మరియు శరీరాన్ని నెమ్మదిగా మరియు ప్రక్రియను అర్థం చేసుకోవడానికి చేస్తుంది. మరియు దీనికి ఐదు నిమిషాలు లేదా అంతకంటే తక్కువ సమయం పడుతుంది.ఎండుద్రాక్ష తినడం ఆరోగ్యకరమైన చిరుతిండిలో ఒక భాగం, ఇది ఎల్లప్పుడూ ప్రోత్సహించబడుతుంది. మీరు ఎండుద్రాక్ష తినేటప్పుడు, శరీరంలో ఒక రసాయన ప్రతిచర్య ప్రారంభమవుతుంది, ఇది మీ శ్వాసను తగ్గిస్తుంది. ఎండుద్రాక్ష మీ ఆకలిని స్థిరంగా ఉంచుతుందని మరియు మీ తక్షణ కోరికలను జాగ్రత్తగా చూసుకుంటుందని , జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుందని మరియు ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని కూడా నమ్ముతారు , ఇది కొన్నిసార్లు వినియోగం మరియు అతిగా తినడం కోసం వ్యర్థానికి ప్రేరేపించగలదు.

ఈ వ్యాయామం

ఉదయం లేదా ఎప్పుడైనా పగటిపూట, మెదడు శరీరానికి ఏదైనా తినమని అడుగుతూ సంకేతాలను పంపుతుంది. ముందే చెప్పినట్లుగా, ఇది ఆరోగ్యకరమైన అల్పాహారంలో ఒక భాగం. మీరు ఎండుద్రాక్ష తినేటప్పుడు, మీ శరీరం ఎలా స్పందిస్తుందో, దాని అనుభూతి ఏమిటో దృష్టి పెట్టండి, తద్వారా దాని అవసరాలను బాగా అర్థం చేసుకోవచ్చు. మీరు పిండి పదార్థాలపై అనాలోచితంగా మంచ్ చేస్తున్నప్పుడు మీరు సాధారణంగా ఎలా ప్రవర్తిస్తారో దీనికి వ్యతిరేకం.ఎండుద్రాక్షలో విటమిన్లు, సహజ చక్కెరలు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించగలవు, శరీరానికి అవసరం లేని ఏదైనా తినకుండా ఉండగలవు మరియు చివరికి మీ బరువును అదుపులో ఉంచుతాయి. బాదం కూడా ప్రభావవంతంగా ఉంటుందని నమ్ముతారు. ఎండుద్రాక్షను మీరు తినడానికి ముందు నీటిలో నానబెట్టండి.ఏదైనా ఆహారంలో పండు ఒక ముఖ్యమైన భాగం, మహిళలు రోజుకు 1 1/2 నుండి 2 కప్పులు తినాలని మరియు పురుషులు రోజుకు 2 కప్పులు తినాలని యునైటెడ్ స్టేట్స్ వ్యవసాయ శాఖ సిఫార్సు చేసింది. అవి ఎండిన కారణంగా, 1/4 కప్పు ఎండుద్రాక్ష వాస్తవానికి 1/2 కప్పు పండ్లుగా లెక్కించబడుతుంది. బరువు తగ్గేటప్పుడు ఎండుద్రాక్ష మీ ఆహారంలో భాగం కావచ్చు, అవి చాలా ఇతర పండ్ల కన్నా కేలరీలు ఎక్కువగా ఉంటాయి, కాబట్టి మీరు భాగం పరిమాణంపై నిశితంగా గమనించాలి.

# మునగాకు చాట్ (ఇమ్యూనిటీ ఫుడ్)



కావాల్సిన పదార్థాలు

మునగాకులు: కప్పు

పల్లీలు: అర కప్పు

పచ్చిమిర్చి: 2

ఆలుగడ్డలు: 2

క్యారెట్: 1

నిమ్మరసం: 1 స్పూన్

చింతపండు గుజ్జు: 2 టీ స్పూన్లు

చాట్ మసాలా: 1 స్పూను

నూనె, ఉప్పు: తగినంత

కొత్తిమీర తురుము: అర కప్పు

తయారు చేసే విధానం

కడాయిలో నూనె వేసి మునగాకులను వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే గిన్నెలో పల్లీలు కూడా వేయించాలి. ఒక పాత్రలో ఉడికించిన ఆలు గడ్డలు, పల్లీలు, క్యారెట్ తురుము, చాట్ మసాలా, చింతపండు గుజ్జు, నిమ్మరసం, కొత్తిమీర.. అన్నీ వేయాలి. ఈ మిశ్రమంలో వేయించిన మునగ ఆకులు, పచ్చిమిర్చి ముక్కలు, తగినంత ఉప్పు

# అద్భుత ప్రయోజనాలు



– బఠాణీలు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వీటిని అప్పుడప్పుడు మనం తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు ఏంటో చూద్దాం.

– బఠాణీలు... నోటికి రుచినివ్వడమే కాదు వీటిని తీసుకోవడం వల్ల చక్కని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

– ఒమేగా 3 ఫ్యాట్స్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉన్న బఠాణీలను తీసుకోవడం వల్ల చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.– అల్జీమర్స్, ఆర్థరైటీస్ వంటి జబ్బులు రాకుండా బఠాణీల్లోని పోషకాలు అడ్డుకుంటాయి. ఎముకల్ని కాపాడతాయి.

– కొవ్వు శాతం తక్కువగా ఉన్న బఠాణీల్లో ప్రోటీన్, ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునేవారు వీటిని అధికంగా తీసుకోవాలి.– బఠాణీల్లోని అధికమొత్తంలో ఉన్న ఫైటో న్యూట్రియెంట్స్ పొట్ట క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడుతాయి.

– ఫ్లేవనాయిడ్స్, యాంటీయాక్సిడెంట్స్ కలిగిన బఠాణీలను తినడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ మెరుగ్గా తయారవుతుంది.

– ఫైబర్ అధికంగా ఉన్న బఠాణీలు తీసుకోవడం వల్ల రక్తసరఫరా సరిగ్గా జరుగుతుంది. దీని వల్ల టైప్ 2 డయాబెటిస్ రాకుండా ఉంటుంది.– బీ1, బీ2, బీ3, బీ6 విటమిన్స్ కలిగిన బఠాణీలు తీసుకోవడం వల్ల గుండెసమస్యల ముప్పు నుంచు తప్పించుకోవచ్చు.

– ఒక కప్పు బఠాణీలు 44శాతం విటమిన్ కె ని కలిగి ఉంటాయి. అందువల్ల వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారతాయి.

# హైబీపీ ఉందా..? పెరుగుతో చెక్ పెట్టేయండి!

సాధారణంగా పెల్లెల్లో ఉండేవారికి హైబీపీ సమస్య అంతగా ఉండదు. ఎందుకంటే వారు నిత్యం ఇంట్లో తయారు చేసిన పెరుగు తింటుంటారు. పెరుగు తినడం వల్ల హైబీపీ సమస్య వాటిల్లదని అమెరికాకు చెందిన బోస్టన్ యూనివర్శిటీ పరిశోధకుడు ఈ విషయంపై రీసెర్చ్ చేశారు.

అందులో తేలిన విషయం ఏంటంటే. పాలు, పాల పదార్థాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు తినేవారు, తినని వారి మధ్య తేడా చూస్తే ఈ విషయం బయటపడింది.వారానికి ఐదారు కప్పుల పెరుగు తీసుకునేవారిలో హైబీపీ వచ్చే అవకాశం 20 శాతం తక్కువగా ఉంటుందని పరిశోధనలో వెల్లడైంది. అందుకూ తినే ఆహారంలో పాల పదార్థాలు ఉండేలా చూసుకోమని చెబుతున్నారు. మరి ఇంకేం పెరుగు అంటే ఇష్టపడని వారుండరు. మంచిగా గేదె పాలు కొనుగోలు చేసి ఇంట్లోనే పెరుగు తయారు చేసుకొని తినండి. ఆరోగ్యంగా ఉండండి. నగరాల్లో గేదె పాలు దొరకవు అనే మాటలు పోయాయి. ఎక్కడైనా గేదెపాలు దొరికేలా అందుబాటులోకి తీసుకొచ్చారు.

# వీటికి దూరంగా ఉండండి



కాలాన్నీ, వయసునూ ఆపలేం. రెండూ పెరుగుతూనే ఉంటాయి. కానీ.. ముసలితనాన్ని వాయిదా వేయవచ్చు. కొంత మంది 50 ఏండ్ల నుంచే ముసలివారైపోతారు. కొంతమందికి 80 ఏండ్లు వచ్చినా చురుగ్గానే ఉంటారు. ఇందుకు ప్రధాన కారణం వాళ్లు తినే ఆహారమే. మనం తినే పదార్థాలకూ, మన శరీరం, ఆరోగ్యానికీ సంబంధం ఉంటుంది. వయసులో ఉన్నప్పటి నుంచే సరైన ఆహారం తింటూ ఉంటే త్వరగా ముసలితనం రాదు. వచ్చినా అనారోగ్యాలు పెద్దగా ఉండవు. అలాంటి పరిస్థితి రావాలంటే డాక్టర్లు కొన్ని రకాల పదార్థాల్ని తినడం మానేయమంటున్నారు. ఎప్పుడో ఒకసారి తింటే పర్లేదు గానీ రెగ్యులర్‌గా మాత్రం వాటిని తినకూడదు. అవేంటో తెలుసుకుందాం.– పిజ్జాలు, బర్గర్లు టేస్టీగా ఉంటాయి కానీ... ఆరోగ్యాన్ని సర్వనాశనం చేస్తాయి. ఇవి మన చర్మంపై ఉండే కాంతిని పూర్తిగా పోగొడతాయి. అంతేనా శరీర భాగాలకు కొవ్వును అతికిస్తాయి. ఫలితంగా పొట్ట వచ్చేస్తుంది. దాని చుట్టూ కొవ్వు పేరుకుంటుంది. అది వస్తే చాలు... చాలా రోగాలు వచ్చేందుకు దారి తీస్తుంది. ఫాస్ట్ ఫుడ్ ఎంత తింటే... అంతలా ఫ్యాటీ యాసిడ్స్ పెరుగుతాయి. ఫాస్ట్ ఫుడ్ తినేవాళ్లకు హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం ఎక్కువ. దాన్ని ఎంత తగ్గిస్తే... అంతలా మీరు ముసలితనానికి దూరమవుతారని డాక్టర్లు చెబుతున్నారు.

– కేక్‌లు, పాస్ట్రీలు, ఫ్యాట్స్... ఇవన్నీ మనలో కొవ్వును పెంచుతాయి. కొవ్వు ఎంత పెరిగితే ముసలి తనం అంత త్వరగా వస్తుంది. సో.. వాటికి దూరంగా ఉండాలి.– చిప్స్ బాగా ఇష్టంగా తింటారా? ఒక్కసారి ఆలోచించండి. వాటిని ఫ్యాట్ నూనెలో వేపుతారు. సాల్ట్ ఎక్కువగా వాడుతారు. అలాంటివి తింటే ఆరోగ్యం పాడైపోతుంది. అవి మీకు తెలియకుండానే మీ శరీర భాగాలను నాశనం చేసి ముసలితనం త్వరగా వచ్చేలా చేస్తాయి.– ఎనర్జీ డ్రింకులు, కూల్ డ్రింకులు తాగడం మానేయుడం మేలు. వాటి బదులు ఫ్రూట్ జ్యూస్‌లు తాగితే మేలు. ఇలాంటి డ్రింక్స్ కూడా బాడీలో నీటిని కోల్పోయేలా చేస్తాయి. వీటిలోని కెఫైన్ శరీరానికి హాని చేస్తుంది. త్వరగా ముసలితనం వచ్చేలా చేస్తుంది.